**వేతన సవరణ**

# మేనేజ్‌మెంట్ మరియు దాని ఏజెంట్లు పన్నుతున్న కుట్రను ఓడించండి!

## ఐదు సంవత్సరాల పరిమితితో, పే+78.2% డిఎ పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌కు తగ్గకుండా వేతన ఒప్పందం సాధించేందుకు కలిసికట్టుగా పోరాడండి

*ఆంగ్లమూలం: పి. అశోకబాబు, తెలుగు అనువాదం: ఎం. తారానాథ్*

**బిఎస్ఎన్ఎల్‌లోనూ మరియు అనేక ఇతర ప్రభుత్వరంగ సంస్థలలో వేతన చర్చలు నిదానంగా సాగటానికి మేనేజ్‌మెంట్ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక వైఖరే కారణం**

బిఎస్ఎన్ఎల్‌లోని నాన్-ఎగ్జిక్యూటివ్స్ అందరూ వేతన చర్చలు తొందరగా పూర్తి కావాలని ఆతురతతో ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో వారు మంచి వేతన ఒప్పందం కావాలని కూడా కోరుకొంటున్నారు. గుర్తింపు పొందిన యూనియన్‌గా, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ మంచి వేతన ఒప్పందం సాధించేందుకు శాయశక్తులా కృషి చేస్తోంది. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమిటంటే బిఎస్ఎన్ఎల్‌లోనూ అనేక ఇతర ప్రభుత్వరంగ సంస్థలలో కూడా మేనేజ్‌మెంట్ల కార్మిక వ్యతిరేక ధోరణి కారణంగా వేతన చర్చల పురోగతి చాలా నిదానంగా నడుస్తున్నది.

**సిపిఎస్‌టియు ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల వల్ల సాధించిన విజయాలు**

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ మరియు ఇతర ప్రభుత్వరంగ సంస్థలలోని యూనియన్లు సిపిఎస్‌టియు (కమిటీ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ట్రేడ్ యూనియన్స్) ఆధ్వర్యంలో చేసిన పోరాటాల కారణంగా 50% డి.ఎ. మెర్జరు మరియు ఐదు సంవత్సరాల కాలపరిమితితో వేతన ఒప్పందాలను అంగీకరించే విధంగా ప్రభుత్వం దిగి వచ్చింది. డి.పి.ఇ (డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లిక్ సెక్టరు ఎంటర్‌ప్రైజెస్) 50% డి.ఎ. మెర్జరు మరియు వేతన ఒప్పందాల కాల పరిమితి ఐదు సంవత్సరాలు వుండేలా ఉత్తర్వులు జారీ చేసింది.

**వేతన చర్చలు ప్రారంభించిన తర్వాత సాధించిన అంశాలు**

1.1.1997 నుండి అమలులోకి వచ్చిన గత వేతన ఒప్పందం (కేంద్ర ప్రభుత్వ రంగసంస్థలలో జరిగిన ఆరవ వేతన సవరణ) వల్ల అధికారులకు ఎక్కువ ఫిట్‌మెంట్ బెనిఫిట్ లభించగా, నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కి తక్కువ ఫిట్‌మెంట్ బెనిఫిట్ లభించింది. నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కి జరిగిన ఈ అన్యాయాన్ని నివారించడానికిగానూ, ప్రభుత్వరంగ సంస్థలలోని ఏ యూనియన్ కూడా అధికారుల వేతన సవరణ జరగటానికి ముందుగా వేతన ఒప్పందాలు కుదుర్చుకోకూడదని సిపిఎస్‌టియు నిర్ణయించింది. అధికారుల వేతన సవరణ జరిగేదాకా నిరీక్షించాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ తీసుకున్న కఠిన వైఖరి కారణంగా వేతన చర్చల మొదటి సమావేశంలోనే అధికారులకు ఇచ్చినట్లుగానే పే+68.8% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇస్తామని మేనేజ్‌మెంట్ ప్రతిపాదించక తప్పలేదు. సిపిఎస్‌టియు మరియు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ తీసుకున్న ఈ వైఖరి కారణంగానే ఈ రకమైన విజయం సాధ్యమైంది. ఇంతే కాకుండా యునైటెడ్ ఫోరం మరియు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ చేసిన పోరాటాల ఫలితంగా ఆరు నెలల బేసిక్ పేని ఇంటీరిమ్ అడ్వాన్సుగా మేనేజ్‌మెంట్ ఇవ్వక తప్పలేదు.

**బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు కుట్ర**

ఫిట్‌మెంటు శాతాన్ని, వేతన ఒప్పందపు కాలపరిమితితో ముడిపెట్టడం ద్వారా నాన్ ఎగ్జిక్యూటివ్స్‌ని పీడించాలని మేనేజ్‌మెంట్ కుట్ర పన్నుతోంది. ఐదు సంవత్సరాల వేతన కాలపరిమితిని అంగీకరిస్తూ డి.పి.ఇ. ఉత్తర్వులు జారీచేసినా కూడా, ఎగ్జిక్యూటివ్‌లతో సమానంగా పే+68.8%, డి.ఎ. పై 30%, ఫిట్‌మెంటు బెనిఫిట్ కావాలంటే పది సంవత్సరాల వేతన ఒప్పంద కాలపరిమితిని అంగీకరించాలని మేనేజ్‌మెంట్ మెలిక పెడుతుంది. అధికారుల వేతన సవరణ కాలపరిమితి పది సం॥లనీ కనుక నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కి కూడా అదే కాలపరిమితి వర్తిస్తుందనీ మేనేజ్‌మెంట్ చెబుతోంది. మేనేజ్‌మెంటు ఇంకా ఏం చెబుతోందంటే, ఒకవేళ అధికారుల వేతన సవరణ కాలపరిమితి 10 సం॥ల కంటే

తగ్గించిన పక్షంలో నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కి కూడా అదే వర్తింప జేసేలా చేస్తామని.

నిజానికి అధికారుల వేతన సవరణకి ఎలాంటి కాల పరిమితిని పేర్కొనలేదు. ఎలాంటి కాలపరిమితిని పేర్కొన కుండా, ఎగ్జిక్యూటివ్స్‌కి 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చిన మనేజ్‌మెంటు, నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కి మాత్రం 30% ఫిట్ మెంట్ బెనిఫిట్ కావాలంటే 10 సంవత్సరాల కాలపరిమితిని అంగీకరించాలని ఎందుకు పేర్కొంటోంది? కేంద్ర ప్రభుత్వో ద్యోగులకు కూడా ఆరవ వేతన సంఘం తన నివేదికలో 10 సం॥ల కాలపరిమితిని నిర్దేశించలేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుగానీ, ప్రభుత్వరంగ సంస్థలలోని అధికారులకు కానీ పేర్కొనబడని 10 సంవత్సరాల కాలపరిమితిని బిఎస్ ఎన్ఎల్ మేనేజ్‌మెంట్ బిఎస్ఎన్ఎల్‌లోని నాన్ ఎగ్జిక్యూ టివ్స్‌కి వర్తింపజేయాలని ఎందుకు చూస్తోంది? ఇది బిఎస్ ఎన్ఎల్ మేనేజ్‌మెంట్ కార్మిక వ్యతిరేక వైఖరిని ఋజువు చేస్తోంది.

**గత వేతన సవరణలో 10 సంవత్సరాల కాలపరిమితి రుద్దబడింది**

ప్రభుత్వరంగ సంస్థలలో గత వేతన సవరణ (ఆరవ విడత వేతన సవరణ 1.1.97 నుండి) కంటే ముందు జరిగిన వేతన సవరణలన్నీ రెండు సంవత్సరాల కాలపరిమితిలోనే జరిగాయి. 1.1.97 నుండి అమలులోకి వచ్చిన ఆరవ విడత వేతన సరవణలో అధికారుల వేతన సవరణ కాలపరిమితి 10 సంవత్సరా లుగా నిర్ణయించబడింది. ఈ కారణంగానే నాన్ ఎగ్జిక్యూ టివ్స్ వేతన సవరణ కాలపరిమితి కూడా పది సం॥లుగా నిర్ణయించబడింది. కానీ ఇదే సమయంలో అధికారు లకు ఇవ్వబడిన ఫిట్‌మెంట్ బెనిఫిట్ నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కి నిరాకరించబడింది.

**'పది సంవత్సరాల కాలపరిమితి'ని ఓడించిన కోల్ ఇండియా కార్మికులు**

ఆరవ వేతన సవరణలో నిర్ణయించబడిన పది సంవ త్సరాల కాలపరిమితిని కోల్ కార్మికులు అంగీకరించలేదు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా వారు చేసిన పోరాటాల ఫలి తంగా కోల్ ఇండియాలో 5 సంవత్సరాల కాలపరిమితితోనే వేతన సవరణ జరిగింది.

**కోల్ సెక్టరులో జరిగిన వివిధ వేతన సవరణలు**

| జాతీయ కోలిండియా వేతన ఒప్పందం | ఏ కాలానికి ఒప్పందం | సంతకం చేసిన తేదీ | కాలపరిమితి |
|---|---|---|---|
| ఎన్‌సిడబ్ల్యుఎ-I | 1.1.75-31.12.78 | 11.12.74 | 4 సం॥లు |
| ఎన్‌సిడబ్ల్యుఎ-II | 1.1.79-31.12.82 | 11.08.79 | 4 సం॥లు |
| ఎన్‌సిడబ్ల్యుఎ-III | 1.1.83-31.12.86 | 11.11.83 | 4 సం॥లు |
| ఎన్‌సిడబ్ల్యుఎ-IV | 1.1.87-30.6.91 | 27.7.89 | 4 1/2 సం॥లు |
| ఎన్‌సిడబ్ల్యుఎ-V | 1.7.91-30.6.96 | 19.1.96 | 5 సం॥లు |
| ఎన్‌సిడబ్ల్యుఎ-VI | 1.7.96-30.6.2001 | 23.12.2000 | 5 సం॥లు |
| ఎన్‌సిడబ్ల్యుఎ-VII | 1.7.01-30.6.06 | 15.7.2005 | 5 సం॥లు |
| ఎన్‌సిడబ్ల్యుఎ-VIII | 1.7.06-30.6.11 | 24.1.2009 | 5 సం॥లు |

**వేతన వసరణ కాలపరిమితి ఐదు సంవత్సరాలే వుండటం మూలంగా కోల్ కార్మికులు సాధించిన బెనిఫిట్లు**

1.1.1997 తర్వాత కోల్ ఇండియా కార్మికులకు రెండు మార్లు వేతన సవరణలు జరిగాయి. ఒకటి 1.7.2001లో జరుగగా రెండవది 1.7.2006న జరిగింది. అయితే కోల్ ఇండియాలోని అధికారుల వేతన సవరణ 10 సం॥ల కాల పరిమితితో 1.1.2007 నుండి అమలుజరిగింది. దీని ఫలి తంగా ఈ పది సంవత్సరాల కాలానికి కోల్ కార్మికుల ఫిట్ మెంట్ బెనిఫిట్, అధికారుల కంటే ఎక్కువ వచ్చింది. 1.7.2001 మరియు 1.7.2006లలో జరిగిన వేతన సవ రణల వల్ల, కోల్ ఇండియాలోని నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు మొత్తం 52.52% ఫిట్‌మెంట్ బెనిఫిట్ వచ్చింది. కానీ 1.1.2007 నుండి అమలులోకి వచ్చిన వేతన సవరణ ఫలితంగా కోల్ అధికారులకు కేవలం 30% ఫిట్‌మెంటు బెనిఫిట్ మాత్రం ఇవ్వబడింది. ఇందువల్ల కోల్ సెక్టరులోని అధికారులు నాన్ ఎగ్జిక్యూటివ్స్‌తో సమానమైన ఫిట్‌మెంట్ బెనిఫిట్ మరియు వేతన సవరణ కాలపరిమితి డిమాండ్ చేస్తూ 10.2.2009న తమ మేనేజ్‌మెంట్‌కు మెమొరాండం సమర్పించారు. కోల్‌సెక్టరులోని అధికారులు మేనేజ్ మెంట్‌కు సమర్పించిన ఈ మెమొ రాండంలోని లెక్కల ప్రకారం ఎ1 గ్రేడులోని నాన్ ఎగ్జిక్యూటివ్, ఇ-1 గ్రేడులోని ఎగ్జిక్యూటివ్ కంటే ఈ క్రింది విధంగా ఎక్కువ జీతం పొందుతున్నాడు.

మొత్తం రూపాయలలో

| | 1.1.1997 నాటికి | | | 1.7.2001 నాటికి | | | 1.7.2007 నాటికి | | | 1.7.2011 నాటికి (అంచనా) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వివరాలు | 1.7.96 నాటి 6వ వేతన సవరణ ప్రకారం ఎ1 (నాన్ ఎగ్జిక్యూటివ్ | 1.1.97 నాటి 6వ వేతన సవరణ ప్రకారం ఇ1 (ఎగ్జి-క్యూటివ్) | ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ వేతన వ్యత్యాసం (ఇ1 ఓవర్ ఎ1) | ఏడవ వేతన సవరణ 1.7.2001 నుండి ఎ1 | ఇ1 | వేతన వ్యత్యాసం (ఇ1 ఓవర్ ఎ1) | 1.7.2006 నుండి అమలులోకి వచ్చిన 8వ వేతన సవరణ ప్రకారం ఎ1 | 1.1.07 నాటి 7వ వేతన సవరణ ప్రకారం ఇ1 | వేతన వ్యత్యాసం (ఇ1 ఓవర్ ఎ1 | 9వ వేతన సవరణ 1.7.2011 లో జరిగితే ఎ1 | ఇ1 (ప్రస్తుత రేటు ప్రకారం పెరిగితే) | వేతన వ్యత్యాసం ఇ1 ఓవర్ ఎ1 |
| వేతనం | 7181 | 8600 | +19.8% | 11281 | 11120 | -1.43% | 17677 | 16400 | -7.2% | 26954 | 21146 | -21.55% |

పై వివరాల ప్రకారం పరిశీలిస్తే ఒక పది సంవత్సరాల వేతన ఒప్పందం కంటే, రెండు ఐదు సంవత్సరాల వేతన ఒప్పందాలు మేలని తెలుస్తుంది. 5 సం॥ల కాలపరిమితితో 1.7.2006 నుండి అమలులోకి వచ్చిన కోల్ సెక్టర్ వేతన ఒప్పందం ప్రకారం ఫిట్‌మెంట్ బెనిఫిట్ 24% అయినప్పటికి, కనీస వేతనం 1.7.2010 నుండి రూ. 9346 అయింది. 1.1.2007 నుండి రావాల్సిన డి.ఎను కూడా కలిపితే 1.1.2007 నాటికి ఇది రూ. 97216 అవుతుంది. కానీ బిఎస్ఎన్ఎల్‌లో అమలులో వున్న కనీస మూల వేతనం రూ. 4000 పై పే+78.2% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చినా అది రూ. 9270 మాత్రమే అవుతుంది. ఇది కోల్‌సెక్టర్ సాధించిన దానికన్నా తక్కువే అవుతుంది. ఇంతే గాక కోల్‌సెక్టర్ కనీస మూలవేతనం 1.7.2011న జరిగే తదుపరి వేతన సవరణలో మరింత పెరుగుతుంది. గమనించాల్సిన మరో అంశమేమిటంటే కోల్‌సెక్టర్ ఒప్పందంలో ఇచ్చిన 24% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో పాటు 1.7.2011కు (తదుపరి వేతన సవరణ తేది) ముందు రిటైరయ్యే వారికి ఒక అదనపు ఇంక్రిమెంటు ఇచ్చారు.

**వేతన సవరణ కాలపరిమితి 5 సం॥లుగా పునరుద్ధరించాలని ప్రభుత్వరంగ సంస్థలలోని అన్ని యూనియన్ల నిర్ణయం**

కోల్‌సెక్టరు మినహా అన్ని ప్రభుత్వరంగ సంస్థలలో 1.1.97 నుండి అమలులోకి వచ్చిన వేతన సవరణ కాల పరిమితి 10 సం॥లుగానే వుంది. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థలలోని అన్ని యూనియన్లు 7వ విడత వేతన సవరణ కాలపరిమితి 5 సం॥లుగానే ఉండాలని నిర్ణయించి సిపిఎస్‌టియు ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి [ఉత్తర్వు నెం. డిపిఇఓయం నెం. 2(7)/06-డిపిఇ(డబ్ల్యుయంసి-జిఎల్, తేదీ 1.5.2000] అన్ని ప్రభుత్వరంగ సంస్థలూ ఐదు సంవత్సరాల కాలపరిమితితో వేతన ఒప్పందాలు తమ తమ మంత్రిత్వ శాఖల అనుమతి తో చేసుకోవచ్చని ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వుల ఆధారంగానే ప్రధానమైన ప్రభుత్వరంగ సంస్థలలోని అన్ని యూనియన్లు ఎగ్జిక్యూటివ్‌లతో సమానమైన ఫిట్‌మెంట్ బెనిఫిట్ మరియు 5 సం॥ల కాలపరిమితితో వేతన ఒప్పందాల కోసం తమతమ మేనేజ్‌మెంట్లతో పోరాటం చేస్తున్నాయి. బిఎస్ఎన్ఎల్‌లోని గుర్తింపు యూనియన్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ మరియు యునైటెడ్ ఫోరం అండతో ఈ లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నిస్తున్నది.

**పే+78.2% డి.ఎ.పై 30% తగ్గకుండా ఫిట్‌మెంట్ బెనిఫిట్ మరియు 5 సం॥ల కాలపరిమితితో కూడిన వేతన ఒప్పందానికై బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్**

5 సం॥ల కాలపరిమితితో వేతన ఒప్పందం కుదరాలంటే ఫిట్‌మెంట్ బెనిఫిట్ తప్పనిసరిగా 30% కంటే తక్కువ వుండాలని మేనేజ్‌మెంట్ పేర్కొంటోంది. కోల్ సెక్టరులో 1.1.1997 నాటి వేతన సవరణ తర్వాత రెండు సార్లు వేతన సవరణ (ఒకటి 1.7.2001న, రెండవది 1.7.2006న) జరిగిన కారణంగా యూనియన్లు 24% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌కి అంగీకరించాయి. ఈ రెండు వేతన సవరణలనూ కలిపితే మొత్తం 52.52% ఫిట్‌మెంట్ బెనిఫిట్ కోల్ సెక్టరులోని నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు లభించింది. అయితే మనకు 1.1.1997 తర్వాత పది సంవత్సరాల కాలానికి ఒకే వేతన సవరణ జరుగుతున్న కారణంగా 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌కు తగ్గకుండా మన వేతన సవరణ జరగాలి. కానీ బిఎస్ఎన్ఎల్‌లోని ఉన్నతస్థాయి అధికారులైన జిఎం/సిజిఎం/డైరెక్టరు లాంటి వారికి పే+78.2% డి.ఎ.పై 50% నుండి 62% వరకు ఫిట్‌మెంట్ బెనిఫిట్ లభించిన కారణంగా ఇదే రకమైన ఫిట్‌మెంట్ బెనిఫిట్ నాన్ ఎగ్జిక్యూటివ్‌లకూ లభించాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేస్తోంది.

**ఐదు సంవత్సరాల కాలపరిమితితో వేతన సవరణ ఒప్పందం సాధిస్తే 1.1.2007 మరియు 1.1.2012లో జరిగే రెండు వేతన సవరణల బెనిఫిట్ 1.1.2012 కంటే ముందు రిటైరయ్యే ఉద్యోగులకు సైతం వర్తిస్తుంది**

మనం ఐదు సంవత్సరాల కాలపరిమితితో పే+ 78.2% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో 1.1.2007 నుండి వేతన ఒప్పందం సాధించామనుకోండి. 1.1.2012 నాడు జరుగబోయే వేతన సవరణలో కూడా 30% ఫిట్ మెంట్ బెనిఫిట్ సాధిస్తే, మొత్తం ఫిట్‌మెంట్ బెనిఫిట్ 1.1.2012 నాటికి 60% అవుతుంది. ఈ మొత్తం ఫిట్‌మెంట్ బెనిఫిట్ 1.1.2012 కంటే ముందు రిటైరయ్యే ఉద్యోగులకు సైతం అందరు ఉద్యోగులతో పాటు వర్తిస్తుంది. ఎందుకంటే పెన్షను పొందే విషయంలో వేతన సవరణ కంటే ముందు రిటైరైన ఉద్యో గికి, వేతన సవరణ తర్వాత రిటైరైన ఉద్యోగితో పోలిస్తే తారతమ్యం చూపటానికి వీలులేదు. ఉదాహరణకు ఆరవ వేతన సంఘం నివేదిక ద్వారా 1.1.2006 నుండి సర్వీసులో వున్న ఉద్యోగికి 40% ఫిట్ మెంటు బెనిఫిట్ లభించింది. 1.1.2006 తర్వాత రిటైరైన ఉద్యోగులతో సమానంగా 1.1.2006 ముందు రిటైరైన ఉద్యోగులకు కూడా 40% ఫిట్‌మెంట్ బెనిఫిట్ సౌకర్యంతో పెన్షన్ రివైజ్ చేస్తూ ప్రభుత్వం డిపార్టు మెంట్ ఆఫ్ పెన్షను & పెన్షనర్సు వెల్ఫేర్ నెం. ఎఫ్.నెం. 38/37/08-పి&పిడబ్ల్యు (ఎ), తేదీ 1.9.2008 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

ఇదే విధంగా 1.1.2012లో లభించబోయే 30% ఫిట్ మెంట్ బెనిఫిట్‌ను కూడా 1.1.2012 తర్వాత రిటైరయ్యే ఉద్యోగులతో సమానంగా 1.1.2012 కంటే ముందు రిటైరైన ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తూ వారి పెన్షను సవరించబడుతుంది. ఈ విధంగా 1.1.2012 ముందు లేదా తర్వాత రిటైరైన ఉద్యోగులకు ఎలాంటి వ్యత్యాసం వుండబదు. 1.1.2012 నాటికి సర్వీసులో వున్న నాన్ ఎగ్జిక్యూటివ్‌లతో సమానంగా అప్పటికి రిటైరైన ఉద్యోగులకు కూడా రెండు వేతన సవరణల బెనిఫిట్ (1.1.2007 మరియు 1.1.2012) ఐదు సంవత్సరాల వేతన ఒప్పందం మూలంగా లభిస్తుంది.

**ఐదు సంవత్సరాల కాలపరిమితితో కూడిన వేతన ఒప్పందం వల్ల పెన్షనుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులూ కలుగవు**

బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన డిఓటి ఉద్యోగుల పెన్షను ప్రభుత్వం చెల్లిస్తున్న కారణంగా, ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు సంవత్సరాల కాలపరిమితితో వేతన ఒప్పందాలు లేని కారణంగా, వేతన ఒప్పందపు కాలపరిమితి 5 సం॥లుగా వుంటే పెన్షను సవరించడం కష్టమవుతుందని మేనేజ్‌మెంట్ పేర్కొంటోంది. కానీ ఇది నిజంకాదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 1.1.2006 నుండి అమలులోకి వచ్చిన ఆరవ వేతన సంఘం సిఫార్సులలో ఎక్కడా కూడా వేతన సవరణ కాలపరిమితి గురించి పేర్కొనబడలేదు. కనుక ఈ కాల పరిమితిని 10 సం॥లుగా పేర్కొనటానికి ఆధారం లేదు. పెన్షను రూల్సులోని రూలు 37-ఎ ప్రకారం బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన డిఓటి ఉద్యోగుల పెన్షను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షను లెక్కకట్టే విధంగానే లెక్కగట్టాలి. అంతేగానీ పెన్షను లెక్కకట్టడంలో వేతన సవరణ కాలపరిమితిని ఎక్కడా పేర్కొనలేదు. అయితే వేతన సవరణ కాలపరిమితి ఏదైనా, వేతన సవరణకి ముందు రిటైరైన ఉద్యోగుల పెన్షనును, వేతన సవరణ తర్వాత రిటైరైన ఉద్యోగులతో సమానంగా పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలి. అయితే ఈ ఉత్తర్వులు ఎవరు ఇవ్వాలి? డిఓటి తనకుతాను గానే సొంతంగా ఈ ఉత్తర్వులు జారీ చేయవచ్చా? లేక ఈ ఉత్తర్వులు డిపార్టుమెంటు ఆఫ్ పెన్షను జారీచెయ్యాలా? ఈ విషయం ఇంకా నిర్ధారించవలసి వుంది. 1.1.2007 కంటే ముందు రిటైరైన ఉద్యోగులకు 1.1.2007 నుండి కలుపవలసిన 50% డి.ఎ. మెర్జర్ ఉత్తర్వులు ఈ కారణంగానే ఇంకా జారీ కాలేదు. ఒక పర్యాయం ఈ విషయం నిర్ధారించబడితే వేతన ఒప్పందపు కాలపరిమితితో సంబంధం లేకుండా పెన్షను అంశం సెటిల్ అవుతుంది.

**అన్ని ప్రభుత్వరంగ సంస్థలు పే+78.2% డి.ఎ. పై ఫిట్‌మెంట్ బెనిఫిట్ అంశాన్ని అంగీకరించినా, ఒక్క బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంట్ మాత్రం ఇంకా నిరాకరించడానికి ప్రయత్నిస్తోంది**

కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు 5 సం॥ల కాలపరిమితితో 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను సూత్రప్రాయంగా అంగీకరించిన విషయం గమనించవలసి వుంది. ఇ.సి.ఐ.ఎల్. సంస్థ 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వటానికి సూత్రప్రాయంగా అంగీకరిస్తూ, కాలపరిమితిని పేర్కొనకుండా, దీని ఆధారంగా తమ నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఇంటీరిమ్ రిలీఫ్ గ్రాంటు చేసింది. ఇంతేకాకుండా అనేక ఇతర ప్రభుత్వరంగ సంస్థలు తమ అధికారులకు పే+78.2% డి.ఎ. పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశాయి. అయితే బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు మాత్రం తన అధికారులకు పే+ 68.8% డి.ఎ.పై (డి.ఎ. మెర్జరు వల్ల వచ్చిన బెనిఫిట్‌ను విస్మరించి) 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను ఇచ్చి, ఇదే రకంగా నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు సైతం ఇస్తామని పేర్కొంటోంది. అన్ని ప్రభుత్వరంగ సంస్థల అధికారులకు పే+78.2% డి.ఎ.పై

30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను ఇస్తూ డి.పి.ఇ. 2.4.2009న ఉత్తర్వులు జారీచేసినా, బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంట్ ఇంత వరకూ అధికారులకు ఈ రకంగా ఇవ్వటానికి అంగీకరించ లేదు. ఈ బెనిఫిట్‌ను ఎగ్జిక్యూటివ్స్‌కు మరియు నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఇవ్వటానికి నిరాకరిస్తోంది.

**బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పరిస్థితి మరియు వేతన సవరణ**

బిఎస్ఎన్ఎల్ యొక్క రెవెన్యూ మరియు లాభాలు క్రమక్రమంగా తగ్గుతున్నాయనీ, బిఎస్ఎన్ఎల్ లాభం గణ నీయంగా తగ్గిందనీ, బిఎస్ఎన్ఎల్ నికరలాభం 2008-09 సం॥నికి దాదాపు 100 కోట్లు మాత్రమే వుందనీ, కనుక వేతన సవరణపై పట్టుదలకు పోకుండా మేనేజ్‌మెంటు ఇస్తామన్న దానిని అంగీకరించాలనీ, బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంట్ మరియు కొన్ని శక్తులు వాదిస్తున్నాయి. ఇక్కడ గమనించా ల్సిన అంశం ఏమిటంటే లాభాలు గణనీయంగా తగ్గాయని పేర్కొంటున్నప్పటికీ, బిఎస్ఎన్ఎల్‌లోని అత్యున్నత అధి కారులైన సిఎండి, డైరెక్టరు, సిజిఎం, జిఎంల వేతనాలు బాగా లాభాలు ఆర్జించే ఓఎన్‌జిసి లాంటి ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులతో సమానంగా పెంచడాన్ని గుర్తించాలి. ఈ రకంగా ఉన్నతాధికారులు బిఎస్ఎన్ఎల్ లాభాలు తగ్గినా సరే తమ వేతనాలు గణనీయంగా పెంచు కొని, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు మాత్రం లాభాలు తగ్గాయి కనుక పే+68.8% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్‌తో 10 సం॥ల కాల పరిమితితో వేతన ఒప్పందాల్ని అంగీకరించాలనీ, ఐదు సంవత్సరాల కాలపరిమితిగానీ, పే+78.2% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌గానీ డిమాండ్ చేయరాదనీ వాదించడం ఎంతవరకు సబబు? లాభాలు, రెవెన్యూ బిఎస్ఎన్ఎల్‌కు తగ్గుతోంది కేవలం ప్రభుత్వం మరియు మేనేజ్‌మెంట్ యొక్క తప్పుడు విధానాల వల్లనే. ఈ తప్పుడు విధానాలను సవరించుకోనంత వరకూ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు మేనేజ్ మెంట్ చెప్పిన ప్రకారం వేతన ఒప్పందానికి అంగీకరించినా, బిఎస్ఎన్ఎల్ లాభాలు ఏమాత్రం పెరగవు. ఇంతేకాకుండా 5 సం॥ల కాలపరిమితితో కూడిన వేతన ఒప్పందాన్ని, పే+78.2% డి.ఎ.పై 30 శాతానికి తగ్గకుండా ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను ఉద్యోగులకు ఇవ్వటం వలన, ఉద్యోగుల వుత్సాహం మరింతగా పెరిగి, సంస్థను లాభాల బాటలో నడపటానికి మరింతగా కృషి చేసి మరో 5 సం॥లకు మరో వేతన ఒప్పందం పొందేందుకు మరింతగా కష్టపడి సంస్థను నిలబెడతారు.

ప్రైవేటు సంస్థలలోని ఉన్నతస్థాయి అధికారుల వేతనాలు భారీగా వుండటంతో ప్రభుత్వరంగ సంస్థలలోని ఉన్నతస్థాయి అధికారులు ప్రైవేటురంగం వైపు ఆకర్షించ బడకుండా వుండటానికి వారికి అధిక వేతనాలు ఇవ్వాల్సి వస్తున్నదని ప్రభుత్వం అంటున్నది. వాస్తవానికి వీరికి అధిక వేతనాలిచ్చేది ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వీరి నుండి సహకారం పొందేందుకే.

ప్రభుత్వరంగానికి ఒక ప్రత్యేకమైన దృక్పథం, ప్రత్యేక మైన సంస్కృతి, ప్రత్యేకమైన ఆలోచనా విధానం, ప్రత్యేక మైన అంకితభావం, దేశంపట్ల ప్రత్యేకమైన నిబద్ధత వుండాలి. కేవలం ఆర్థికపరమైన ఆలోచనా విధానమే ఈ సమస్య పరిష్కరించదు, పైగా ఈ సమస్యను మరింతగా పెంచు తుంది. ప్రభుత్వరంగాన్ని అభివృద్ధి చేయ టం ద్వారా దేశ ప్రగతికి తోడ్పడాలన్న లక్ష్యాన్ని సాధించటంలో ఉన్నతస్థాయి అధికారులు ముందుండి నడిపించవలసి వుంది.

అయితే ప్రభుత్వానికిగానీ, ఉన్నతస్థాయి అధికారు లకు గానీ ప్రభుత్వరంగాన్ని అభివృద్ధి చేయాలనిగానీ, వీటిని కాపాడాలని గానీ లేదు. ప్రభుత్వరంగంలో వాటాలను కారు చౌక ధరలకు స్వదేశీ, విదేశీ, బడా పారిశ్రామికవేత్తలకు అమ్మి తద్వారా వారికి గాలివాటు లాభాలను అందించాలని ప్రభుత్వం అనుకుంటోంది. ఉన్నతస్థాయి అధికారుల ఆలోచనా విధానాన్ని ఇందుకు అనుగుణంగానే మలచారు. కనుక బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవడం, అభివృద్ధి చేయటం అనే బాధ్యతను నాన్ ఎగ్జిక్యూటివ్స్ మరియు క్రిందిస్థాయి అధికారులూ తీసుకోవటం ద్వారా తమ స్వంత భవిష్య త్తును, దేశ ప్రజల ప్రయోజనాలనూ రక్షించుకోవాల్సి వుంది. వేతన సవరణపై రాజీపడటం అన్నది ఈ సమస్యకు పరి ష్కారం కాదు. మనం చేపట్టవలసిన ముఖ్య కార్యక్రమం కలిసికట్టుగా ప్రభుత్వ మరియు మేనేజ్‌మెంటు దుర్మార్గపు విధానాల పై పోరాడటం ద్వారా బిఎస్ఎన్ఎల్‌ను కాపాడు కోవటం. దీనికోసం మన పని సంస్కృతిని మెరుగుపరచు కోవాలి. మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రస్తుతం వున్న సబ్‌స్క్రైబర్లను నిలబెట్టుకొని, మరింతమంది కొత్త కస్ట మర్లను రాబట్టాలి.

**వేతన సవరణలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు హాని కలిగించే కండిషన్లను రుద్దాలని చూస్తున్న మేనేజ్‌మెంట్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్న ఎన్ఎఫ్‌టి-ఎఫ్ఎన్‌టిఓ**

దురదృష్టవశాత్తూ మేనేజ్‌మెంటుతో కుమ్మక్కైన ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓ, దాని ఆధ్వర్యంలోని వర్కర్స్ అల యన్సు 10 సం॥ల కాలపరిమితితో పే+68.8% డి.ఎ. పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను ఉద్యోగులపై రుద్దే ప్రయ త్నానికి సహకరిస్తున్నాయి. గుర్తింపు పొందిన యూనియన్‌గా బిఎస్ ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ 5 సం॥ల కాలపరి మితితో పే+78.2% డి.ఎ.పై 30 శాతానికి తక్కువగాని

ఫిట్‌మెంట్ బెనిఫిట్ సాధించాలని పోరాడుతుంటే, ఆ పోరాటానికి ఎన్ఎఫ్టి- ఎఫ్ఎన్‌టిఓ వెన్నుపోటు పొడుస్తున్నాయి. ఎఫ్ఎన్‌టిఓ తన వెబ్‌సైట్‌లో ఉద్యోగుల నుండి ఈ క్రింది ప్రొఫార్మాలో లెటరు తీసుకొని మేనేజ్ మెంట్‌కు పంపించాలని తమ నాయకులకు సూచించింది. ఎగ్జిక్యూటివ్‌లతో సమంగా వేతన సవరణ పొందటానికి గానూ సభ్యులందరూ క్రింది ప్రొఫార్మాలో సంతకం చేసి, సిఎండికి డైరెక్టుగా పంపాలని అన్నది.

**ఫార్మెట్**

అయ్యా!

విషయం: బిఎస్ఎన్ఎల్‌లోని నాన్ ఎగ్జిక్యూటివ్‌ల వేతన సవరణ - గురించి

రెఫరెన్సు: జిఎం(ఎమ్ఆర్), బిఎస్ఎన్ఎల్‌ది లెటరు నెం. బిఎస్ఎన్ఎల్/38-1/ ఎన్ఆర్/2009, తేది 22.4.09.

ఎగ్జిక్యూటివ్‌ల వేతన సవరణలో జరిగిన ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను ఇతర కండీషన్లను నేను అంగీకరిస్తున్నాను. రెండవ వేతన రెవ్యూ కమిటీ సూచించిన విధంగా వేతన స్కేళ్ళను ఇవ్వవలసిందిగానూ, వేతన సవరణను తొంద రగా పూర్తి చేయవలసిందిగా కోరడమైనది.

తేది: పేరు: ........

పట్టణం: హోదా: .........

పై లెటరులో ఎఫ్ఎన్‌టిఓ ఉదహరించిన జిఎం (ఎస్ఆర్), బిఎస్ఎన్ఎల్ నెం.బిఎస్ఎన్ఎల్/38-1/ఎస్.ఆర్/ 2009, తేది 22.4.2009 ద్వారా డైరెక్టరు (హెచ్ఆర్‌డి), బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥ నంబూదిరికి చేసిన విజ్ఞప్తి సర్క్యులేట్ అయింది. ఆ విజ్ఞప్తి ఏమిటంటే పే+68.8% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో 10 సం॥ల కాలపరిమితికి అంగీకరించమని. ఈ లేఖకు జవాబుగా 23.4.2009న డైరెక్టరు (హెచ్ఆర్‌డి)కి కా॥ నంబూదిరి రాసిన లెటరులో దురుద్దేశ్యంతో కూడిన ఈ అభ్య ర్థనను తిరస్కరించారు. నాన్ ఎగ్జిక్యూటివ్స్ అంద రికీ 5 సం॥ల కాలపరమితితో పే+78.2% డి.ఎ.పై ఉన్నత స్థాయి అధికారులతో సమానమైన ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ 10 సం॥ల కాలపరిమితితో పే+68.8% డి.ఎ. పై 30% ఫిట్‌మెంట్ ఇస్తామని మేనేజ్ మెంటు చేసిన కార్మిక వ్యతిరేక ప్రతిపాదనను ఆమోదిస్తు న్నట్లుగా ఉద్యోగులు లెటర్లు రాయాలని ఎఫ్ఎన్‌టిఓ అంటున్నది!

ఉద్యోగులను సంతకం పెట్టమని ఎఫ్ఎన్‌టిఓ కోరిన ఈ లెటరులో నాన్ ఎగ్జిక్యూటివ్ లందరికీ రెండవ వేతన కమిటీ సిఫార్సుల ప్రకారం వేతన స్కేల్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండవ వేతన కమిటీ అధికారుల వేత నాల సవరణ కోసం నియమింపబడింది కానీ నాన్ ఎగ్జి క్యూటివ్‌ల వేతనాల సవరణ కోసం కాదు. అధికారుల వేతన స్కేళ్ళు నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు ఏ విధంగా వర్తిస్తాయి? ఎఫ్ఎన్‌టిఓకు ఒక విధానంగానీ సక్రమమైన వేతన సవరణ పాలసీ కానీ లేదనీ, గుడ్డిగా మేనేజ్‌మెంట్ విధానాలను సమర్థిస్తోందనీ ఈ అంశం బుజువు చేస్తోంది. ఎన్ఎఫ్‌టిఇ కూడా ఎఫ్ఎన్‌టిఓతో పాటు అదే పడవలో ప్రయాణం చేస్తోంది. బిఎస్ ఎన్ఎల్‌లో గుర్తింపు పొందిన బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, మరియు ఇతర ప్రభుత్వరంగ సంస్థలలోని అన్ని యూనియన్లూ 5 సం॥ల కాలపరమితితో పే+78.2% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌కు తగ్గకుండా వేతన సవరణ జరగాలని పోరాడుతుంటే, మేనేజ్‌మెంట్‌తో కుమ్మక్కైన ఎఫ్ఎన్‌టిఓ మరియు ఎన్ఎఫ్‌టిఇ 10 సం॥ల కాలపరమితితో కూడిన వేతన సవరణ, పే+68.8% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇస్తామని మేనేజ్‌మెంటు చెప్పిన దానినే ఉద్యోగులతో అంగీకరింపజేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

**మేనేజ్‌మెంట్‌కు తొత్తులుగా వ్యవహరిస్తూ ఉద్యోగ వ్యతిరేక వైఖరి అవలంబించే ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓ నాయకుల గత చరిత్ర**

వేతన సవరణ కోసం సిపిఎన్‌టియు ఇచ్చిన ఏ పోరాట కార్యక్రమంలోనూ ఎఫ్ఎన్‌టిఓ పాల్గొనలేదన్న అంశాన్ని మనం గమనించవలసి వుంది. సిపిఎన్‌టియులో ఎన్ఎఫ్‌టిఇ భాగస్వామి అయినా కూడా సిపిఎన్‌టియు ఇచ్చిన పిలుపులను అది అమలు చేయటం బహు అరుదు. ఈ రకంగా మెరుగైన వేతన సవరణ కోసం జరిగే ఐక్య పోరాటాన్ని ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. రిక్రూట్‌మెంట్ రద్దుకు అంగీకరించడం, ఓటిబిపి/బిసిఆర్ కోసం సూపర్‌వైజర్ మరియు ఆపరేటివ్ పోస్టుల రద్దు, క్యాడర్ రీస్ట్రక్చర్ పేరుతో లక్షలాది ఉద్యోగు లను సర్‌ప్లస్‌గా చేయడం, రీస్ట్రక్చర్ క్యాడర్‌లోని ఓటిబిపి/ బిసిఆర్‌లో ఎఫ్ఆర్-22(1)(ఎ)(i) బెనిఫిట్ నిరాకరణ, డిఓటి సర్వీసుల కార్పొరేటీకరణకు అంగీకారం, బిఎస్ఎన్ఎల్ ఏర్పడిన సమయంలోనే బిఎస్ఎన్ఎల్ ప్రైవేటీకరణకు అంగీకారం, 16/26 సం॥ల ప్రమోషన్లను 31.12.2006 దాకా

కొనసాగించాలని పట్టుపట్టడం, విఆర్ఎస్/సిఆర్ఎస్‌లకు అంగీకారంలాంటి అనేక కార్మిక వ్యతిరేక ఒప్పందాలకు ఈ రెండు యూనియన్లు గతంలో అంగీకరించాయని ఈ సంద ర్భంగా గమనించాలి.

ఇంతే కాకుండా మరో అడుగు ముందుకు వేసి పెన్షను ఐడిఏ పే స్కేళ్ళ పై కాకుండా సిడిఏ స్కేళ్ళపై తీసు కొని పెన్షను తగ్గించుకుందామని ఎన్ఎఫ్‌టిఇ ప్రతిపాదిం చింది. ఎన్ఎఫ్‌టిఇతో ఆ సమయంలో ఎఫ్ఎన్‌టిఇ భాగ స్వామిగా వుంది. ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ఏ సమ్మెలోనూ ఈ రెండు యూనియన్లు పాల్గొన లేదు. కనుక స్వభావరీత్యా ఈ రెండు యూనియన్లు మేనేజ్ మెంట్ తొత్తులుగా వ్యవహరించడం వేతన సవరణ విష యంలో ఉద్యోగులకు వ్యతిరేకంగా వ్యవహరించడం సహజం. ఎన్ఎఫ్ టిఇ-ఎఫ్ఎన్‌టిఇలు తమ అలయన్స్‌కు 'వర్కర్స్ అల యన్స్'గా నామకరణం చేసుకున్నాయి కానీ నిజానికి వారిది 'యాంటీ వర్కర్స్ అలయన్సు.'

**27.6.2009న కొచ్చి (కేరళ)లో జరిగిన విస్తృత సిపిఎస్‌టియు సమావేశం పిలుపు**

27.6.2009న కొచ్చి (కేరళ)లో జరిగిన విస్తృత సిపి ఎస్‌టియు సమావేశం అన్ని ప్రభుత్వరంగ సంస్థలలోని నాన్ ఎగ్జిక్యూటివ్‌లు 5 సం॥ల కాలపరిమితితో కూడిన వేతన సవరణ మరియు పే+78.2% డి.ఎ.పై 30 శాతానికి తగ్గని ఫిట్‌మెంట్ బెనిఫిట్ కోసం సమైక్యంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ సమావేశంలో పాల్గొన్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కూడా ఈ పిలుపును సంపూ ర్ణంగా బలపరుస్తోంది.

**అనేక ఇతర ప్రభుత్వరంగ సంస్థలలో వేతన చర్చల ప్రస్తుత స్థితి**

ప్రధాన ప్రభుత్వరంగ సంస్థలైన ఓఎన్‌జిసి, ఎన్‌టిపిసి, బిహెచ్ఇఎల్, సెయిల్, బిఇఎల్, ఇసిఐఎల్, హెచ్ఎఎల్, బిడిఎల్‌లలోని నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఇంతవరకు ఎలాంటి వేతన ఒప్పందాలు జరుగలేదు. ఈ పిఎస్‌యులన్నింటిలో 5 సం॥ల కాలపరిమితి మరియు పే+78.2% డి.ఎ.పై 30 శాతానికి తగ్గకుండా ఫిట్‌మెంట్ బెనిఫిట్‌తో వేతన ఒప్పం దాలు జరిగే దిశగా చర్చలు కొనసాగుతున్నాయి.

**విజ్ఞప్తి**

బిఎస్ఎన్ఎల్‌లో నాన్ ఎగ్జిక్యూటివ్‌ల వేతన సవరణ కమిటీ చర్చలు గత 5.6.2009న జరిగాయి. ఈలోగా ఈ కమిటీ ఛైర్మెన్ శ్రీ ఆర్.కె. బాత్రా పిజిఎమ్ (ఐఆర్) 30.6.2009న పదవీ విరమణ చేశారు. ఈ కమిటీకి కొత్త ఛైర్మెన్‌ను నియమిస్తామనీ, వేతన చర్చలను త్వరలోనే ప్రారంభిస్తామనీ డైరెక్టరు (హెచ్ఆర్‌డి). బిఎస్ఎన్ఎల్ ఎంప్లా యీస్ యూనియన్‌కు హామీ ఇచ్చారు. 5 సం॥ల కాల పరిమితితో పే+78.2% డి.ఎ.పై 30 శాతానికి తగ్గకుండా ఫిట్‌మెంట్ బెనిఫిట్ సాధించడానికై యునైటెడ్ ఫోరంలోని ఇతర మిత్రులను కలుపుకొని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కృషి కొనసాగిస్తుంది.

ఈ కృషికి తూట్లు పొడవాలని, మెరుగైన వేతన ఒప్పందం కుదరకుండా చూడాలనీ, వేతన ఒప్పందం 10 సం॥లకే వుండాలనీ, ఫిట్‌మెంట్ బెనిఫిట్ పే+30% డి.ఎ.పై మాత్రమే ఉండాలని ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓ దురదృష్ట వశాత్తు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ పరిస్థితులలో బిఎస్ఎన్ఎల్‌లో పనిచేసే అందరూ నాన్ ఎగ్జిక్యూటివ్‌లు మేనేజ్‌మెంట్ పన్నుతున్న ఈ కుట్రకు వ్యతిరేకంగా, మేనేజ్ మెంట్ ఏజెంట్లకు వ్యతిరేకంగా, ఐక్యమై, యూనియన్లతో సంబంధం లేకుండా సమైక్య పోరాటాలలో పాల్గొనాలనీ, తద్వారా మెరుగైన వేతన ఒప్పందాన్ని 5 సం॥ల కాల పరి మితితో పే+78.2% డి.ఎ.పై 30%నికి తగ్గకుండా సాధిం చేందుకు తోడ్పడాలనీ విజ్ఞప్తి చేస్తున్నాం.

## 1.1.2007కు ముందు రిటైరైన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు 50% డి.ఎ. మెర్జరు వెంటనే ఇవ్వాలి

రకరకాలైన కారణాలతో ఇంతవరకు బిఎస్ ఎన్ఎల్‌లో 1.1.2007కు ముందు రిటైరైన ఉద్యోగులకు 50% డి.ఎ. మెర్జరు ఉత్తర్వులు ఇంకా ఇవ్వలేదు. ఈ విషయమై వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని, రిటైరైన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జనరల్ సెక్రటరీ కా॥ నంబూదిరి డైరెక్టరు హెచ్ఆర్‌డి, సియండి, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజాని కలిసి విజ్ఞప్తి చేశారు.

## టిటిఏ పరీక్ష వ్రాసిన డిపార్టుమెంటల్ అభ్యర్థులకు రిలాక్స్‌డ్ మార్కులు ఇవ్వాలి

ఎల్‌డిసియి కోటాలో 2006లో మరియు తరువాత జరిగిన సప్లిమెంటరీ టిటిఏ పరీక్షలలో డైరెక్టు రిక్రూట్ మెంట్ టిటిఏ పరీక్షకు కల్పించన విధంగానే రిలాక్స్‌డ్ మార్కులు కలిపి ఫలితాలు ప్రకటించాలని మేనేజ్ మెంటును డిమాండ్ చేస్తూ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి లేఖ రాశారు.